

దానయ్య కథ

ఓ. సూర్యనారాయణ మూర్తి

రాత్రి ఎనిమిదింటికి రైలు రామ్మూర్తిని, అతని నౌకరు వీరయ్యని చింతలమోడుదగ్గర దించి తనమానాన తను వెళ్లిపోయింది. రామ్మూర్తికి సర్వేపనిమీద ఇంత మారుమూల ప్రదేశానికి రావడం యిదే మొదటిసారి. ఇక్కడ నుంచి రంగేరువాకకి మూడు మైళ్ల నడక.అసలే ఆకలి. దానికితోడు నిద్ర. రామ్మూర్తి ముందు నడుస్తున్నాడు. వెనక వీరయ్య బెడ్డింగు నెత్తి మీద, బేగు చేతిలో పట్టుకుని అనుసరిస్తున్నాడు. మెమ్మదిగా రెండు మైళ్లు నడిచేసరికి తొమ్మిదయింది రామ్మూర్తి వాచీప్రకారం. ఊరు చేరగానే ఎక్కడో కరణం నిర్ణయించిన బసకి చేరి కడుపునిండా భోంచేసి నడుం వాలిస్తే .....' "బాబూ" ఆలోచనలోంచి తేరుకుని తలెత్తి చూశాడు రామ్మూర్తి. రోడ్డు నిర్జనంగా ఉంది. ఎత్తుగా పెరిగిన చెట్లు ఆ చీకటిలో చిరుగాలికి ఊగుతూ బెదిరిస్తున్నాయి. ఎదురుగా నల్లని కండలుతిరిగిన శరీరం. ఒడ్డూ పొడవూ ఉన్న ఆకారం. తేరపారిచూస్తే కోరచూపుతో ఉన్న కళ్లు, నల్లని మీసంకింద నవ్వుతో కన్పిస్తున్న తెల్లని పళ్లు ..... ఒక్కసారి అదిరిపడ్డాడు రామ్మూర్తి. అప్రయత్నంగానే వెనక్కి తిరిగి చూశాడు. ఓ వందగజాల దూరంలో మెమ్మదిగా తనవైపే వస్తున్న వీరయ్య సామానుతో సహా కన్పించాడు. కాస్త కుదుటబడి ముందుకి తిరిగి "ఎవరు నువ్వు ?" మామూలుగా ధ్వనించడానికి ప్రయత్నిస్తూ అన్నాడు రామ్మూర్తి. చీకటిలో మొహం స్పష్టంగా కన్పించకపోయినా గొంతుమాత్రం బొంగురుగా మాతిలోంచి మాట్లాడుతున్నట్టు ఉంది. "దండాలు బాబూ ! మిమ్మల్ని స్వయంగా తీసికెళ్లి బంగళాలో ప్రవేశపెట్టమన్నారు కరణంగారు. కారేజీలో భోజనంకూడా అక్కడే ఉంది బాబూ. ఇంకో ఫర్లాంగులోనే బాబూ బంగళా. పదండి చూపిత్తా." మారుమాట లేకుండా దారితీశాడతను. ఇంతలో వీరయ్యకూడా సమీపించాడు వాళ్లని. ముందు 'దానయ్య' వెనుక రామ్మూర్తి, అతనికి వెనకాల సామానులతోబాటు వీరయ్య. మళ్లీ తన ఆలోచనలో పడి కిందకు చూస్తూ అడుగులేస్తున్న రామ్మూర్తికి అప్రయత్నంగా కొంచెం ముందు నడుస్తున్న 'వాడి'కాళ్లమీదకు పోయాయి. అంత చీకట్లోను వంకరగా ఉన్న పాదా లతనికి అస్పష్టంగా కన్పించాయి.

చుట్టూ ప్రహరీ గోడకు బదులు ఏపుగా పెరిగిన ముళ్లచెట్లు. చీకటిలో తోట పూర్తిగా తెలియడంలేదుగాని కన్పిస్తున్నంత మేర చాలా కాలంగా సంరక్షణలేక మబ్బుగా పెరిగిన గడ్డి మొక్కలతో నిండి ఉంది. తలెత్తి చూశాడు రామ్మూర్తి. బూజపట్టిన గోడలు చుట్టూ గీపెడ్తున్న కీచురాళ్లు. ఇల్లుగురించి చెప్పాలంటే ముందొక పెద్ద హాలు. పక్కన రెండువైపులా వరసగా ఒకదాని వెనక ఒకటి చొప్పున రెండ్రెండు పెద్ద గదులు. తనకోసం కాబోలు ఒక గది శుభ్రం చేయబడి ఉంది. "ఊరెంత దూరం" నిశ్శబ్దాన్ని ఖండిస్తూ అడిగాడు. రామ్మూర్తి. "ఒకమైలుంటది బాబూ" ఆ నిశ్శబ్దమైన పెద్దగదిలో అతని కంఠం మరింత బొంగురుగా ధ్వనించింది. "నాకు సెలవిప్పిస్తారా బాబూ" ఓ క్షణం ఆగి అన్నాడతను. "మంచిది" గొణిగాడు రామ్మూర్తి. గదిని నాలుగువేపులా పరీ

క్షిస్తూ. రామ్మూర్తి వెనక్కి తిరిగి చూసే సరికి 'అతను' యిల్లు దాటి చీకట్లో కలిసి పోయాడు. టన్ .... టన్ .... మని తోటలో గుమ్మపీద కొళాయి చప్పుడు.

హాలులో వెలుగుతున్న దీపపుకాంతిలో విశ్వ బ్దంగా భోజనం కానిచ్చి వీరయ్యను భోజనం చెయ్యమన్నాడు రామ్మూర్తి. పెద్దగదిలో మంచంమీద నడుం వాల్చాడు రామ్మూర్తి. హాలులో భాళీ క్యారియర్ సద్దిన చప్పుడు. అంత వరకూ ఎప్పుడు నిద్రపోతామా అని ఎదురు చూస్తూన్న రామ్మూర్తికి ఎంత ప్రయ త్నించినా నిద్ర రావట్లేదు. తలుపు తెరుచుకుని హాల్లోకి వచ్చాడు. దేవ్వో కాలితో నలుపుతున్నాడు వీరయ్య. రామ్మూర్తిని చూడగానే "ఏదో పురుగు బాబూ .... విషం ఉన్నదానిలా ఉంది". కాలెత్తి చూపాడు. వల్లని నిగనిగలాడుతూన్న మూడంగు ళాల పొడవుతో పురుగు! చూస్తేనే హడలెత్తేలా ఉంది. "బాబూ!" సందేహంగా మొదలెట్టాడు వీరయ్య. "ఊ" చెప్పమన్నట్టుగా అన్నాడు రామ్మూర్తి. "ఇక్కడ .... ఏదో .... యింతగా ఉంది బాబూ. మీరు గదిలో కెళ్లగానే వీధితలుపు తీశాను బాబూ గాలికని. ఎవరనుకున్నారు? ఇందాక మన నిక్కడికి తీసుకొచ్చిన 'మడిసి' నూత్తా యెదురుగ్గా విబాగ్గా మంచమన్నాడు బాబూ. ఆవశంగా ఎందుకో భయమేసి తలు పేసేసినాను. అప్పుడే ఈ పురుగు లోపల కొచ్చింటది. నాచేత దాని చావు రాసుంది." వీరయ్యగాని లేకపోతే రామ్మూర్తికి గుండె లంపి పోయుండేవి. మళ్లీ గదిలోకెళ్లి తలుపు ఓరగా వేసి (గొళ్లెం వెయ్యడానికి భయపడి) నుంచు న్నాడు. "మీకు భయమేస్తే నేనుకూడా మీ గదిలో పడుకోనా బాబూ?" తలుపుసందులోం చడి గాడు వీరయ్య. అంత భయంలోనూ రామ్మూర్తిలో అభిమానం తలెత్తింది. పైగా తన పిరికితనం గురించి ఆఫీసులో చాటింపు వెయ్యడాని కిదో అత

దానయ్య కథ

కాళ్లు. ఆ .... దానకవా అవశాడు తలుపు ఛగ్గరగావేస్తూ.

ఓ రాత్రివేళ మెళకువ వచ్చింది రామ్మూర్తికి. బయట హాల్లో వీరయ్య గుర్రుకొడుతున్నాడు. కొళాయి చప్పుడు ఇంకా వినిపిస్తోంది. అంత నిశ్శబ్దంలోనూ ఎక్కడో చాలా మెత్తగా తప్ .... తప్ .... అని చప్పు డవుతున్న ట్టనిపించింది. ఊహేమో అనుకున్నాడు. నెమ్మదిగా లేచి వెళ్లి లైటేశాడు. ఒక్కసారిగా అంత వెలుతురు ప్రసరించడంతో కళ్లు చిట్లిస్తూ ఎదురుగా చూశాడు. తప్ .... తప్ .... శబ్దం ఎక్కువైంది. అప్రయత్నంగా అతనికళ్లు తెరచిఉన్న రెండోగది తలుపులమీద పడ్డాయి. ఆ తలుపును చూస్తూ లైటుకాంతి ఆ గదిలో పడిన మేర వరకూ చూశాడు. అంతవరకూ ఎన్నడూ లేని భయాన్ని, నీరసాన్ని కల్గించే దృశ్యం .... అతని కళ్లబడింది. లైటుకాంతిలో ఓ పట్టెమంచం. దానిమీద గుట్టలుగా పడివున్న నల్లని మూడంగుళాల పురుగులు. వాటిమధ్య గిలగిల లాడుతూన్న.... ఆ .... తను. కాళ్లు వణుకుతున్నాయి రామ్మూర్తికి. అడుగెయ్యలేక పోయాడు. గొంతు పూడుకుపోయింది. ఆ పురుగులనే చూస్తుండిపోయాడు. పురుగు అతని ఉనికిని గుర్తించినట్టు నెమ్మదిగా తప్ .... తప్ మని నేలమీదపడి దేహం పొడవుగా సాగదీసి కాళ్లు ముందుకివేస్తూ అతనివైపే వస్తున్నాయి. ఒక్కసారిగా బలాన్నంతా పుంజుకుని గది బయటికి .... తలుపుతీసుకుని తోటలోకి రివ్వున పరిగెత్తాడు. అంత నిశ్శబ్దంలో టప్ .... టప్ .... మని కొళాయి, తప్ .... తప్ .... మని పురుగులు. రామ్మూర్తికి స్పృహ పోయింది. హాల్లో .... పోయిగా నిద్రిస్తున్నాడు వీరయ్య.

"బాబూ" .... ఉలికిపడి లేచాడు రామ్మూర్తి. వెచ్చని వెయ్యి భుజంమీద పడింది. పొద్దుటి సూర్యుని కాంతితో గది కలకలలాడుతోంది. "పడుక్కోండి బాబూ. విశ్రాంతి తీసుకోండి. పని తర్వాత బాబూ. ఇంకా ఎనిమిదే గంట." దాదాపు ఎలభై అయిదే ళ్లుండొచ్చు. తనవైపే చూస్తున్నాడు. నెమ్మదిగా అంతా జ్ఞాపకంవచ్చింది రామ్మూర్తికి. కాని నమ్మలేకపోయాడు. ఇంత వెలుతురులో రాత్రిసంఘటన తల్చుకుంటే అంతా ఊహేమో అనిపించింది. కాని తలమీద బొప్పి! ఆలోచన కడ్డంగా మాటలు వినిపించాయి. "నేను కరణంని బాబూ. రాత్రి మీకోసం పదిదాకా చూసి రాలేదనుకుని వెనక్కి పోయాను బాబూ. ఈ ఊరి చివర ఉన్న బంగళాలో అన్నీ ఏర్పాటు చేశాను. కాని.... నా ఆలోచన అటు పోనేలేదు బాబూ!" "ఎటు?" ప్రశ్నించాడు రామ్మూర్తి. ఎవరో కాఫీ యిచ్చారతనికి.

"ఎటు ? వీరయ్యేకి." కరణం కొంచెం సందేహంగా అక్కడే ఉన్న నౌకరువేపు చూశారు. ఒకరి ముఖా లొకరు చూస్కుంటున్నవాళ్లని చూసి రెట్టించాడు రామ్మూర్తి. "వీరయ్య ఎక్కడున్నాడు ?" లేవబోయాడు. "లేవకండి బాబూ. అతను సెలవుతీసుకుని తిరుగుప్రయాణంమీద వెళ్లాడు. ఒంట్లో బాగులేదట బాబూ. మీ పని చూడ్డానికి ఓ బంట్రోతున్నాడు." నెమ్మదిం వాడు రామ్మూర్తి. ఇప్పు డతని బుర్ర కాస్త పనిచేయసాగింది.

"మ .... రి .... నిన్న మాకు కన్పించి .... ఆ .... యింటికి తీసికెళ్లిం దెవరు ?" అంతలోనే సందేహాము వేసింది రామ్మూర్తికి. "చెప్తా బాబూ చెప్తా."

"అతని పేరు దానయ్య బాబూ." అని కాస్సేపాగి "నువారు పదేళ్ల క్రిందటి సంగతి. అప్పటికే నేను కరణం అయి నాలుగే ళ్లయ్యింటుంది. ఈఊరు చివర, అదే మీరున్న యిల్లు, రంగేరువాక జమీందారుగారిది. ఈ చుట్టుపట్ల భూము లన్నీ అప్పటికి వారివే. ఆయన చాలా క్రూరుడు బాబూ. అమాయకప్రజల్ని బుట్టలోవేసి ఆడించేవాడు. ఆయనంటే చాలామందికి పడేది కాదు. అందుకనే భయంచేత ఇక్కడ్నించి మకాం ఎత్తేసి బస్తీలో పెట్టా డాయన. శిస్తులు వసూలుచేయడానికిమాత్రం వచ్చేవాడు. ఆయన కొడుకుని అందరూ చినబాబనేవారు. జమీందారుగా రాయన కొడుకుకి విదేశాలలో చదువు చెప్పించాడు బాబూ. చినబాబుగారు తిరిగొచ్చాక మాత్రం ఈ బంగళాలోనే ఉంటానని పట్టుబట్టేరు. చాలా తెలివైనవారని చెప్పుకునేవారు. ఇక్క డున్నంత కాలం చిన్న చిన్న పురుగుల దగ్గర్నుంచి పాముల వరకూ అన్నీ తెచ్చి అవి ప్రాణంతో ఉండగానే వాటితో ప్రయోగాలుచేసి ప్రాణం తీసేవా డా చినబాబు. ఉత్త నిర్దయుడని పేరుబడ్డాడు. ఊళ్లో ఎవ్వరితోనూ కలిసి తిరగ్గానే మాళ్లేదు. అసలు ఊళ్లోకి రావడమే అరుదు. ఆ రోజుల్లో ఆయనవద్ద నౌకర్లు ఉండేవారు కాదు. చేరిన రెండు మూడ్రోజుల్లోనే మానేసేవారు. అంతయింటికి ఆయన, వంటమనిషి మాత్రం ఉండేవారు. తనగది దాటి ఎప్పుడోగాని బయటికొచ్చేవారు కాదు. నౌకర్ల బాధమాత్రం ఆయనకొక సమస్యైంది. అలాంటప్పు డీవూరు పాట్ల కూటికోసం వచ్చాడు దానయ్య. చూడ్డానికెంత భయంకరంగా ఉంటాడో అంత అమాయకుడు. జమీందారుగారు చూపిన డబ్బాశతో ఆయన వద్ద నౌకరుగా చేరాడు. అందరిలాగే గంటలలో మళ్లీ నౌకరీ ఒదిలి వచ్చేస్తా డనుకున్నవాడు ఏడాది పూర్తిగా గడిచినా ఆయన్ని వదల్లేదు. ఇది అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. దానయ్య నిజాయితీ, స్వామిభక్తి అలాంటివి. నిజానికి చినబాబు అదో రకమైన జబ్బుతో తిస్కునేవారనీ అందుకే నౌక రంత అవసరమనీ అంతా అనుకునేవారు. ఎవరైనా దానయ్యని చినబాబుగురించి అడిగినా మీ కనవసరమనేవాడేకాని ఒక్కటీ ఎవ్వరికీ తెలియనీయలేదు. ఇల్లా రెండేళ్లు గడిచాయి. ఊళ్లో ఎవరైనా పాములను, తేళ్లను చూస్తే పాధ్యమైనంతవరకూ వాటికి ప్రాణహానిలేకుండగా పట్టి దానయ్యద్వారా చినబాబు కందజేసి తగిన ప్రతిఫలం డబ్బు రూపంలో సంపాదించేవారు. నీళ్లే మళ్లీ చినబాబుని క్రూరుడనేవాళ్లూను! నెమ్మదిగా విషకీటకాలను గురించి చినబాబుకి చాలా తెలుసునని ఊళ్లో అనుకోడం మొదలుపెట్టారు. ఇలా ఉండగా ఓరోజు ఉన్న దున్నట్టుగా రావలసిందని బస్తీనుంచి చిన్నబాబుకి టెలిగ్రాం వచ్చింది. ఇల్లు చూస్తుండమని దానయ్యతో చెప్పి అర్జంటుగా వెళ్లిపోయారు చినబాబు. చెప్పడం మరిచాడు. మీరు పడుకున్న గదిపక్కదే చిన్నబాబు గది. ఆ గది బయటే పడుక్కునేవాడు దానయ్య. అదే

దానయ్య కథ

వాడి కొంప ముంచింది." అని నిట్టూర్చి మళ్ళీ చెప్పసాగాడు కరణం : "చినబాబు వెళ్ళిన ఒక వారానికేమో మామూలుప్రకారం వెళ్ళి ఆయన గది తలుపువద్ద పడుకున్నాడు ఓ రాత్రివేళ మెలకువ వచ్చి గదిలో మెత్తగా ఏవో పడ్తున్న చప్పుడైతే లేచి తలుపు తెరిచాడు. అప్పుడు చిన బాబు ప్రయోగాలకి ఉపయోగిస్తున్న నల్లని విష పూరితమైన పురుగులు చీకటిలో లీలగా కన్పించాయి. బల్లమీదనుంచి నేలమీద పడి దొల్లుతున్నాయి. నేలమీదిని తనవైపే వస్తున్నాయి. అంతవరకూ అలాంటి పురుగులను చూడ్డంచేత దానయ్య ఎంతమాత్రం భయపడ్డలేదు. చిన్నబాబు గారి అశ్రద్ధ అనుకునుంటాడు పాపం. లైటేద్దామని ఒకడుగేశాడు ముందుకి. కాలికింద మెత్తని పరుపేసినట్టు కట్టగా తగిలాయి పురుగులు. తన కాలుదాకా వచ్చాయనేసరికి తను నిద్రపోతూండగా .... గబగబా లైటేసి ఒళ్ళంతా చూసుకున్నాడు. హమ్మయ్య ! అనుకునేంతలో ఎదురుగా అద్దంలో తన ప్రతిబింబం. మెడమీద చుట్టూ కట్టినట్టు అంటిపెట్టుకున్న పు .... రు ... గు లు. ఒక వెర్రికేక వేసి స్పృహతప్పి పడిపోయాడు. పాపం చినబాబు అశ్రద్ధవల్ల అంత బలమైన వాడూ ఒక్కరోజులో ప్రాణాలమీదికి తెచ్చుకున్నాడు. మరో నాలుగు రోజుల్లో వాడి స్నేహితులకి కొందరికి అనుమానంవేసి వెళ్ళి చూసేసరికి ... ఒళ్ళంతా పు .... రు .... గు .... లు పోయి అప్పటికే మూడురోజులు దాటడంచేత వాసన .. . దహనంచెయ్యడానికైనా అతని దగ్గరికెళ్ళానికే భయపడేవారు జనం. ఇదయిన వారంలోగానే చిన జమీందారు ఒక్కసారిగా జబ్బెక్కువయిపోయారని వార్త తెలిసింది. ఇది బాబూ అసలు జరిగిన సంగతి. అప్పట్నించీ ఎవ్వరూ ఆ యింటి ఛాయలకు వెళ్ళరు. మీలాటి అమాయకులు మాత్రం దానయ్యవలలో పడుతూంటారు." ఇంతసేపూ కరణం తన మెడవైపు ఎందుకు చూస్తున్నాడో అర్థమయింది రామ్మూర్తికి. తడిమి చూసుకున్నాడు. కాని ఏమీ అయినట్టనిపించలేదు. అద్దంలో చూస్కున్నాడు. "బగవంతుడి దయవల్ల మీకే ప్రమాదం రాలేదు బాబూ" అన్నాడు కరణం

రెండురోజుల్లో తన తంతు ముగించి రంగేరు వాకనుండి బయల్దేరాడు రామ్మూర్తి. పొద్దున్నే పట్నం వచ్చేసరికి ప్రాణం లేచివచ్చినట్టయింది రామ్మూర్తికి. బేగు ఊపుకుంటూ యిల్లు చేరాడు. పనిమనిషి యింటిముందు నీళ్ళు జల్లుతోంది. వీధి తలుపు కొడుతూ "వీరయ్యా ! వీరయ్యా !" పిలిచాడు.

"బాబూ" వెనకనించి పనిమనిషి "సందేహంగా సంబోధించింది. "వీరయ్య .... బాబూ .... నిన్న పొద్దుటి .... మెడమీదంటు .... చార్లంటు బాబూ .... అనుకోకండా ...." తర్వాత వినలేక పోయాడు రామ్మూర్తి. ★

మీ అందానికి మంచిదారి

మీ జీవిత విజయాలకు అందం అవసరం ఎండవేడికి యింకా యితరకారణాలవల్ల ముఖం క్రమేపి నల్లబడి, ముదిరూపువస్తుంది గ్లోరియా అనేద్రవముయొక్క అద్భుతసౌందర్య పోషకశక్తి మీ ముఖంలోని అసహ్యమయిన ముదిరూపును పోగొట్టి ఆకర్షణీయమయిన లేతదనాన్ని తెస్తుంది మీ అందం దినాదినాభివృద్ధి అవడానికి నెలకు అదమం కొన్నిసార్లు అయినా గ్లోరియా అనే సౌందర్యపోషక ద్రవాన్ని వాడండి ముఖంమీద మొటిమలను వాటి మచ్చలను, ముడతలను, నమ్మకంగా పోగొట్టి ముఖాన్ని తెలుపుచేసి, కాంతిని, అందాన్ని తెచ్చును మొదటి పూతకే మీకు ఆశ్చర్యాన్ని కలిగించే అందాన్ని యిస్తుంది. ఒకసారి వాడి చూస్తే మీరెప్పుడూ విడువరు అన్నిషాపులలోదొరకును

జనితా ప్రొడక్ట్సు - ఏలూరు. ఆంధ్ర

దుది సానెవ

పాసినకాళ్ల బాధనుంచి త్వరగా బయటపడండి

కాలివేళ్ల మధ్య పగిలినచోట్ల అమృతాంజన్ లిమిటెడ్‌వారి డెర్మల్ ఆయింటుమెంటును రాసి బాధను త్వరగా పూర్తిగా పోగొట్టుకోండి. తడిగా సూక్ష్మజీవులతో వుండే నేలమీద తిరగడంవల్ల కాళ్లు పాస్తాయి. అది మీకు తరుచుగా వస్తూవుంటే, అటువంటి నేలమీద నడిచే ముందు మీ కాళ్లకు అమృతాంజన్ లిమిటెడ్ వారి డెర్మల్ ఆయింటుమెంటును రాసుకొని నడవండి. అమృతాంజన్ లిమిటెడ్ వారి డెర్మల్ ఆయింటుమెంటు డబ్బా ఒకటి ఎప్పుడూ యింట్లో ఉంచుకోండి. అది తామరకూ గట్టి దురదలకుకూడా పనికివస్తుంది.



అమృతాంజన్ లిమిటెడ్ వారి

డెర్మల్ ఆయింట్‌మెంట్

అమృతాంజన్ లిమిటెడ్ 14/15, లజ్‌చర్చి రోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూ ఢిల్లీ-1.

JWT-AM/D 1739